# రాగసుధారసం.

మా శ్రీవారు ఎడమ వైపు నుండాల్సిన జేబును కుడివైపున కుట్టాడని టైలరు మీద విసుక్కుంటున్నారు. "కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్" అన్నాను భైరవిలో. కొంచెం "యాంగ్రీ" చూశారు, "యాంగ్రీ"గా వున్నప్పుడు మొగాళ్ళైనా చూడ్డానికి ఫరవాలేదు. బావున్నా నిపిస్తారు. ఆ జేబు తీసేసి ఎడమ పైపున కుట్టిపెట్టమని అడిగాను. రేడియోలో కూడా భైరవిలోనే "ఉపచారము చేసేవారున్నారని మరువకురా" అన్న త్యాగరాయ కీర్తన చక్కాగా వినిపిస్తోంది. భోంచేశాక కుడతానన్నాను. "భోంచేశాక అంటున్నావు నువ్వా నేనా" అన్నారు.

"మనమిద్దరమూనూ" అన్నానన్నవ్వుతూ మీ ఆడవాళ్లకు జేబుల సంగతేం తెలుస్తుంది. మీకు జేబులుండవు కదా అని జాలీగా అన్నారు. పాయింటే సుమండీ....ఏ ఆడదైనా జేబుల సరదా తీర్చుకోవాలంటే మొగుడి జేబుల్లోనే కదా చేతులు పెట్టాల్సింది అన్నానేన్నేను. ఏ జేబులో ఏ పావుంటుందో అలా జేబుల్లో చేతులు పెట్టరాదు అన్నారు. బస్సువాడు కిటికీలోంచి చేతులు బయట పెట్టరాదు. హరేరామ హరేకృష్ణ అన్నట్టు స్త్రీలకు పాకేట్ మనీ అని యివ్వకూడదు. ఎందుకంటె వారికి పాకెట్లు వుండవు కదా అన్నారు. పెళ్ళాల కొళ్ళు మండిపోయేలాటి చిరునవ్వు విసూర్తూ, చీరలకు పాకెట్టుండకపోవటం నుంచి యింతలేసి దుర్మార్గపు

మాటలు వినవలసి వచ్చినందుకు కించిదుద్రేకం కలిగింది నాకు. స్త్రీ పురుషుల మధ్యనున్న అర్థిక వ్యత్యాసాలు తొలగించాలంటే చీరలకుకూడా పాకెట్లు కల్పించాలి అన్నారు వారు. తిరగేసి కట్టుకుంటే అది ఉండవలసిన చోట వుండక లోపలికెళ్లిపోతుంది. లేదా బ్యాక్ పోకెట్టయే ప్రమాదం వుంది జేబులు వుండి అవి ఎక్కడున్నాయో వెతుక్కోవడం కంటె జేబు లేకుండా ఇతర జేబులపై అధారపడి బ్రతకడం మేలుకదా అన్నారువారు. నా మొహం చూసి విషయం చాలా సీరియస్ కాబోతున్నదని గ్రహించి పట్నం సుబ్రమణ్యయ్యర్ కీర్తన "అంబనీదు చరణ పంకజములె గతి యని నెరనమ్మియున్న నన్ను బ్రోవుమా" అనికళ్యాణిలో అందుకున్నారు.



(ప్రార్థన కుడివైపు జేబుతీసి ఎడమవైపు కుట్టమని) కుట్టమన్నాను. మీకు జేబు కుడితే స్త్రీ జాతి నవమానించినట్లవుతుంది పొమ్మన్నాను. సారీ సరోజ దళనయనా అన్నార్యారు. ఆదెవత్తి—అ సరోజనే కుట్టమనండి. ఎడమ వైపు నుంచి కుడికో కుడి నుంచి ఎడమకో అని గసిరేశాను. పురుషులు దమతమ గోరికలీడేరేవరకూ మనన్ని బంకలా పట్టుకుని వదలు. తంతే (తన్నవనుకోండి) అయ్యో కాలు నీ అరికాలు కందుతుంది సాక్స్ తెప్పిస్తాను తొడుక్కుంటావా అంటారు. వుత్తుత్తప్పుడు మంచినీళ్ళు బల్ల మీద వొలికితే "రాస్కెలు" కళ్ళు కనపడ్డ లేదా అంటారు. తలదువ్వ

కోకుండా బజారుకెళ్ళొచ్చి ఫూల్ "తల దువ్వుకోకుండా వీధిలోకెళ్తుంటే చెప్పొద్దా"అనిఅగ్గయిపోతారు.నాకు మీరుకూర్చుని జడవేస్తున్నారు గనుకనా, నేను మీకు తల దువ్వటానికి అని డొంకటర్నింగ్‌గా చెపితే "షటప్ బ్లడి బెగ్గర్ నిన్నెవరు తల దువ్వమన్నారే! నేనోటంటే నువ్వోటంటావ్., నా తల చూసి దువ్వుకున్నానో లేదో చెప్పొద్దా వీధిలో కెళ్తూంటే అని అడుగుతున్నాను. (నేమైమనా చెప్పవద్దాన్నా] నీ మొగుడు వెర్రి వెధవలాగా తల దువ్వుకోకుండా రోడ్డుమీద తిరుగుతూంటే నీ కవమానంకాదా అని అడుగుతున్నాను. ఎడమ వేపు జేబు కుడివేపు నుంటే నీ కవమానం లేదా అని అడుగుతున్నాను లోపల బనీను కుళ్ళిపొతే జేబురుమాలు మాసిపోతే నీ సతీ ధర్మానికి కళంకం కాదా అని అడుగుతున్నాను. అంటారు రక్త కన్నీరు హీరోలాగ, నాకలాటి సెంటిమెంట్లేవీ లెవుస్మండి అంటారు. [అంట్లు అనగా అంట్లు కావు] ప్రేమ వున్న చోట తిట్లు కరెన్సీ నోట్లు లాగా చలామణీ అగునని పాఠకీ పాఠకులు గ్రహించాలి. మోహం లేనప్పుడు మొగుడు ముట్టుకుంటె చాలు గ్యాస్ పొయ్యిమీద స్టీలుపాత్రలా వళ్ళంతా భగాభగా మండిపోతుంది. కవులూ రైటర్సూ రాయడానికి వీళ్లేని భాషలో భార్య భర్తలు మాట్లాడుకుంటారనేది ప్రేమ కథలు వ్రాసేవారికి కొంచెం కూడా తెలీదు, సెంటిమెంటు గురించి మాట్లాడుకుంటూ అంట మీద కెళ్ళామన్నాను కదా—రైటెబవుటరన్....ఫామిలీ లైఫ్‌లో తిని కూర్చుని జాలీగా తిట్టుకుంటూ వుండే వారి బ్రతుకుల్లో సౌండ్ ఆఫ్ మ్యూజిక్ వుంటుందని సత్తె ప్రమాణ పూర్తిగా రుజువు చెయ్యకల న్నేను.

మీది పీచు జుట్టు పాపిడికి లొంగదు. మీరు దువ్వుకున్నా దువ్వుకొకపోయినా ఒకలాగే వుంటారు, అందుకని మీ రూపు చెడిపోయిందని నేనేమీ బాధపడను, నా కలాటి సెంటిమెంటు లేవు. మీకు జేబు కుడివేపు వుంటాలో లెఫ్టో రైటో అది మీ కర్మ....ఎలా వున్నా నా కళ్ళకి బాగానే వుంటారు. నా మనసు ఆరోగ్యంగా వున్నంతకాలం మీరెలావున్నా నా కంటికి దివ్య సుందర విగ్రహంలానే నాలుగు చేతుల్తో శంఖ చక్ర

గదాధరపాణిలా అవుపిస్తారు మీరు నాకు దేవుడేకదా-దేవుడు వైట్ పాంట్ వేసుకోలేదు, టెర్లిన్ స్లాక్ వేసుకోలేదు అని బాధపడతావా పడం, పడం! దేవుడికి కుడివేపు జేబున్నా ఎడమ వేపు జేబున్నా ఒకటే ....ప్రక్కల నిలబడి గొలిచే ముచ్చట దుర్లభగరాదా అన్నాడు త్యాగరాజు ఖరహర ప్రియలో....నాకలాగే అనిస్తుంది. మీ పక్కన నిల్చున్నప్పుడు ....ఎప్పుడూకాదు, ఎప్పుడూ ఎందుకలా అనిపిస్తుంది? దాంపత్యం ఫిల సాఫికల్ హైట్స్‌కి రీచ్చయినప్పుడు అలా అనిపిస్తుంది. భక్తులకి అలా అనిపిస్తుంది. ఆ రహస్యం గిరిధారిని కొల్చిన మీరాకి తెలుస్తుంది. "సీతమ్మకు చేయిస్తి చింతాకు పతకము" అన్న రామదాసుకి తెలుస్తుంది. సంత్ కబీరుకి తెలుస్తుంది నారాయణ తీర్థులకి తెలుస్తుంది. శ్రీకృష్ణుడ్ని రోటికి కట్టిన యశోదకు తెలుస్తుంది. శంకరాభరణంలో "ఎదుట నిలిచితే నీదు సొమ్మేమి బోవురా" అన్న త్యాగరాజుకి తెలుస్తుంది. వట్టి ఫూల్స్‌కేమి తెలుస్తుంది. రాగసుధారసం అంటేఏమిటో..తెలియ తెలియదు. ఇప్పుడు చెప్పండి మీపాకెట్‌కుడివేపునుంటే నాకేమిటి? ఐ కేర్ వెరీ లిటిల్....